
నీళ్లలో నుంచే స్మశాన వాటికకు వెళ్తున్న దృశ్యం

# కాటికి వెళ్లాలన్న కష్టమే..

**స్మశానానికి వెళ్లడానికి దారులే లేని మంత్రి సొంత నియోజకవర్గం**

**బహుజన సమాజ్ పార్టీ నాయకులు కొక్కు గౌతం**

**ఊట్కూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ఊట్కూరు మండలం పడిమరి గ్రామంలో స్మశానానికి వెళ్లడానికి దారి ఉండదు ఒక పడిమరి లోనే కాదు మక్తల్ నియోజకవర్గం లో ఉన్న కొన్ని గ్రామాల పరిస్థితి ఇదే. కెసిఆర్ ప్రభుత్వంలో వైకుంఠదామం పేరుతో ఉన్న స్మశానాలు కూడా వాడకంలో లేవు. స్మశానానికి శవాన్ని తీసుకెళ్లాలంటే ఎన్నో అవస్థలు కష్టాలు పడాల్సిన పని ఉంది. ఇప్పటికైనా మంత్రి అన్ని గ్రామాలపైన దృష్టి ఉంచి వారికి ఏం సౌకర్యాలు కావాలో అవి సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు కొక్కు గౌతం అన్నారు.


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# ఎన్నాళ్లీ .. యూరియా గోస

- 12వందల మెట్రిక్ టన్నులకు గాను 900లు మాత్రమే పంపిణీ
- అనునిత్యం ఎరువుల దుకాణాల వద్ద రైతుల పడిగాపులు
- యూరియా కోసం రోడెక్కిన రైతన్నలు..రాస్తారొకో..ధర్నాలు
- రైతుల ధర్నాలకు పలు పార్టీల నాయకుల మద్దతు


యూరియా కోసం భూత్పూర్ హైవేపై బైఠాయించి రాస్తారోకో,ధర్నా నిర్వహిస్తున్న రైతులు


భూత్పూర్‌లో రైతుల ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎమ్మెల్యే ఆల (ఫైల్)

**భూత్పూర్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ ఆరంభమై మూణ్నెళ్ల పూర్తవుతున్న రైతులకు ఈ సీజన్‌లో అత్యంతావసరమైన యూరి యా అందుబాటులో లేకుండా పోతోంది. వర్షాలు విస్తారంగా కురిసి చెరువులు,కుంటలు నిండి కాలువల ద్వారా నీరు పంటలకు ముఖ్యంగా వరిచేలకు అనుగుణంగా మారడంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వరినాట్లు అధికంగా నాటుకున్నారు. వరినారు మడుల్లో వరిచేలు ఏపుగా పెరిగే సమయంలో రైతులకు యూరియా అత్యంతావసరమై ఉంటుంది. భూత్పూర్ మండలానికి వరిపంట విస్తీర్ణాన్ని బట్టి ఈ ఖరీఫ్ సీజన్ లో దాదాపుగా 1200మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు కేవలం 900లోపు మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయినట్లు తెలుస్తోంది. వ్యవసాయాధికారుల అభిప్రాయం ప్రకారం ప్రతి రైతు ఎకరాకు ఒకటి,ఒకటిన్నర బస్తాలకు మించి ఎరువును వేయాల్సి ఉంటుంది. అయితే రైతు చేను ఏపుగా పెరిగి పంటదిగుబడి అనుకున్న దానికంటే ఎక్కువ వస్తుందనే అత్యాశతో ఎకరాకు రెండు మూడు బస్తాల యూరియాను వరిచేను వేస్తుండడంతో యూరియాకు కృత్రిమ కొరత ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది. భూత్పూర్ పట్టణంలో ఉన్న నాలుగు ఎరువుల దుకాణాలకు విడతల వారీగా యూరియా సరఫరా అవుతుండడంతో సీజన్ ముగుస్తుండడంతో మండలంలోని రైతులు ఒక్కసారిగా ఎరువుల దుకాణాలకు ఎగబడుతుండడంతో ఎరువుల దుకాణాల వద్ద రైతుల హల్‌చల్ కన్పిస్తోంది. భూత్పూర్ పట్టణం లోని నాలుగు ఎరువుల దుకాణాలు పీఏసీఎస్,మన గ్రోమోర్,అన్నదాత,ఆగ్రో రైతు సేవా కేంద్రం తదితర విక్రయ కేంద్రాల వద్ద గడిచిన పక్షం రోజులుగా యూరియా కోసం రైతులు ఒక్కసారిగా గుమికూడి క్యూలైన్ల ద్వారా యూరియా కోసం ఎగబడుతున్నారు. వాస్తవానికి మండ లానికి 27వేల యూరియా బస్తాలు అవసరం కాగా, ఇప్పటివరకు 21వేల యూరియా బస్తాలు మాత్రమే పంపిణీ అయినట్లు తెలుస్తోంది. రైతులు యూరియా కోసం ఆయా దుకాణాల వద్ద ఆధార్‌కార్డులు,పట్టాదారు పాసుపుస్తకాలతో ఎరువుల దుకాణాల వద్ద బారులు తీరి నుం చుంటున్నారు. ఒక్కో దుకాణానికి లోడ్,రెండులోడ్లు మాత్రమే యూరియా సరఫరా అవుతుండడంతో రైతులు చాలీచాలని యూరియాతో లబోదిబోమంటున్నారు. యూరియా దొరక్క పోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడెక్కారు. రాస్తారోకోలు,ధర్నాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పదిరోజుల క్రితం రైతులు భూత్పూర్ హైవే కూడలిలో చేపట్టిన ధర్నా,రాస్తారోకో వల్ల వందలాది వాహనాలు జాతీయ రహదారి కిరువైపుల నిలిచి హైవే స్తంభన జరిగింది. రైతులు చేపట్టిన ధర్నా,రాస్తారోకొకు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు తమ మద్దతు పలికారు. మాజీ మంత్రులు డాక్టర్ ఆవంచ లక్ష్మారెడ్డి,శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు హాజరై రాస్తారోకొలో పాల్గొని రైతులధర్నానుద్ధేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో యూరియా కోసం ఏనాడూ రోడెక్కలేదని,తమ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ముందుచూపుతో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచారని,ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల పాల్జేస్తున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి ఏ మాత్రం అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం యూరియా కొరతను తీర్చకుంటే రైతులతో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఏదేమైనా ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తాము తీవ్ర ఇబ్బంధులనెదుర్కొంటున్నామని పలువురు రైతులు పెదవి విరుస్తున్నారు.





శ్రీశైలం డ్యాం నుంచి విడుదలవుతున్న నీరు

# ప్రాజెక్టులకు జలకళ

- జూరాల 6గేట్లు ఎత్తి నీటివిడుదల
- 209టీఎంసీలకు చేరిన శ్రీశైలం డ్యాం
- 7గేట్ల ద్వారా నీటి విడుదల
- కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులకు మళ్లీ వరద నమోదవుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కర్ణాటకలోకి ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలు నిండుకుండలను తలపిస్తున్నాయి. పాలమూరు వరప్రదాయిని జూరాల గేట్లు మళ్లీ తెరచుకున్నాయి. జలాశయానికి 79000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 6గేట్లు ఎత్తి దిగువకు 41,742క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌజ్‌కు 40476 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.824టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 550, క్యూసెక్కులు – మిగతా3లో..


దీక్ష విరమింపజేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

# భూ నిర్వాసితులను అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**భూసేకరణలో ఎకరానికి రూ. 20 లక్షలు అందజేస్తాం**

**క్రీడల యువజనుల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి**

**భూ నిర్వాసితుల సంఘం**

**రిలే దీక్షలను విరమింప జేసిన మంత్రి శ్రీహరి**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరానికి 20రూ.లక్షల పరిహారం అందజేస్తామని మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించడం జరిగిందన్నారు. భూ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నారాయణపేట వలసలకు నిలయంగా ఉన్నదని గత పాలకులంతా నిరక్ష్యం చేశారని విమర్శించారు. జీవో నెంబర్ 69 ప్రకారం నారాయణపేట – మిగతా3లో..

# తేరు మైదానాన్ని అబద్ధాలకు అడ్డాగా మార్చిన కేటీఆర్

**కేటీఆర్ అబద్దాలకు అడ్డాగా నడిగడ్డను దిగజార్చారు.. ఇథనల్ ఫ్యాక్టరీకి కేటీఆర్ చేతులమీదుగా పర్మిషన్ ఇచ్చారు**


మాట్లాడుతున్న మాజీ ఎమ్ ఎల్ ఏ సంపత్ కుమార్

**అలంపూర్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** తేరు మైదానాన్ని కేటీఆర్ అబద్దాల అడ్డాగా మార్చారాని, అలంపూర్ మాజీ ఎమ్ ఎల్ ఏ ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, నిన్నటి గద్వాల్ కేటీఆర్ పర్యటనను ఉద్దేశించి ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఘా టైన వాక్యాలు చేశారు. తేరు మైదానానికి ఓ చరిత్ర ఉందని దాన్ని కేటీఆర్ అబద్దాలకు అడ్డగా మార్చి నడిగడ్డ ప్రతిష్టను దిగజార్చు పోయాడని సంపత్ కుమార్ అన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు,అభివృద్ధిపై ఆలోచన లేదు అని వారికి ప్యూడలిస్టు ,శాడిస్ట్ రాజకీయాలు చేయడమే తప్ప ప్రజా సమస్యలపై అవగాహన లేదని సంపత్ కుమార్ అన్నారు. నిన్న సభలో కేటీఆర్ మాట్లాడుతూ, గురుకుల హాస్టల్‌లో ఎలు కలు దూరు తున్నాయని చేసిన విమర్శను సంపత్ కుమార్ తిప్పి కొట్టారు . కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రోజుల్లో నేను ఆర్. ఎస్.ప్రవీణ్ కుమార్ కలిసి కొట్లాడి అలంపూర్ నియోజకవర్గానికి అత్యధిక గురుకులాలను తీసుకువచ్చా నని గుర్తు చేశారు. అలంపూర్ నియోజకవర్గంలో ఒక్కటంటే ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టలేదని ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలో 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇళ్ళకు నిర్విఘ్నంగా నిర్మాణం జరుగుతుంది అని ఇది ప్రజాపాలనకు ధర్పం పడుతుందని సంపత్ కుమార్ అన్నారూ. పదేళ్ల రాజకీయంలో మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఈరోజు రాష్ట్రం యొక్క ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడడం తగదు అని, పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ గురించి కూడా మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదని సంపత్ కుమార్ అన్నారు. ఎందుకంటే ఆ రోజు టిఆర్ఎస్ పరిపాలనలోనే ఆ కంపెనీకి స్వయంగా కేటీఆర్ చేతుల మీదుగా 9 పర్మిషన్లు ఇచ్చాడు అని అన్నారు. అప్పుడు బుద్ధి లేదా కెటిఆర్ అని ప్రశ్నించాడు. దళితులు బీసీల గురించి మాట్లాడే నైతికత కేటీఆర్ కి లేదని అన్నారు . గ్రూప్ 1 ఉద్యోగాలు అమ్ముకున్నారని కేటీఆర్ చేసిన ఆరోపణలకు బదులుగా ఒక్క సాక్ష్యం చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని,సంపత్ కుమార్ గా నేను గాని దేనికైనా రెడీ అని సవాల్ విసిరారు. గట్టు లిఫ్ట్ కేవలం ఓట్ల కొరకు సీట్ల కొరకు వాడుకున్నారే తప్ప దాని పూర్తి


కేటీఆర్ ప్రచార రథంపై బాసు హనుమంతు నాయుడు

# నడిగడ్డ గులాబీ అడ్డా..

**ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గద్వాలలో గులాబీ గెలుపు ఖాయం**

**గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు బిఆర్‌యస్ భిక్షే**

**దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని సవాల్**

**బాసు హనుమంతు నాయుడు**

**గద్వాలటౌన్ ,సెప్టెంబర్14, ప్రభాతవార్త:** నడిగడ్డ గులాబీ అడ్డా అని,ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన గద్వాలలో గులాబీ గెలుపు ఖాయమని గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు అన్నారు. గత శనివారం జరిగిన కేటీఆర్ గద్వాల గర్జన బారి బహిరంగ సభ దిగ్విజయం కావడంతో గులాబీ గెలుపుపై హనుమంతు ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో కూడా నడిగడ్డ ప్రజలు బిఆర్ యస్ పార్టీ వైపు ఉన్నందుకే జోగులాంబ గద్వాల జిల్లా లో బిఆర్‌యస్‌పార్టీకి రెండు సీట్లు గెలవడం జరిగిందన్నారు. ఇప్పుడు వున్న మన ఎమ్మెల్యే గెలుపు బిఆర్ యస్ భిక్షమే అని దానికి నిదర్శనం గత శనివారం జరిగిన భారీ బహిరంగ సభ నే నిదర్శనం అన్నారు. నడిగడ్డ ప్రజలకు కారు గుర్తు కావాలి అందుకే కారు గుర్తు అభ్యర్థిని గెలిపించారు, కానీ మన ఎమ్మెల్యే తన స్వంత బలం తో గెలిచాననే భ్రమలో వున్నారని అన్నారు. దమ్ముంటే రాజీనామా చేసి స్వంతంగా ఇండిపెండెంట్ గా బరిలోకి దిగి గెలవాలని సవాల్ విసిరారు. బిఆర్ యస్ భిక్షతో గెలిచి బిఆర్ యస్ పార్టీ కార్యకర్తలను, అభిమానులను మోసం చేయడం సరికాదు అని వారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వాస్తవాలను ఒప్పుకుని వారి తీరు మార్చుకోవాలని సూచించారు. ఎప్పుడూ ఏ ఎన్నికలు వచ్చిన నడిగడ్డలో బిఆర్ యస్ విజయం తథ్యం అని అన్నారు. నడిగడ్డలో బిఆర్ యస్ నాయకులమంత ఐక్యతగా ఉన్నామని, బిఆర్ యస్ కు పడరాని కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో సంబంధం లేని ప్రకటనలు చేస్తున్నారని వాటిని నడిగడ్డ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదన్నారు. ఎవరు ఎన్నికుట్రలు చేసిన గద్వాల లో గులాబీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# అమానుషం..

- తల్లిపై కొడుకు అఘాయిత్యానికి యత్నం
- కీచక కొడుకును కొట్టిచంపిన తండ్రి..
- మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘటన



**జడ్చర్ల, సెప్టెంబరు14,ప్రభాతవార్త :** తాగిన మైకంలో తల్లి పై కుమారుడు అఘాయిత్యానికి పాల్పడిన ఘటన తీవ్రసంచలనంగా మారింది. తన భార్యను కొడుకు బారి నుండి కాపాడుకునే ప్రయత్నంలో తండ్రి కుమారుడిని కర్రతో కొట్టడంతో ఆ కామాంధుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. జడ్చర్ల పట్టణం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలో ఉంటున్న పట్టణానికి చెందిన శ్రీధర్ (31) తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలోనే మద్యం మత్తులో అర్ధరాత్రి తల్లి పై అఘాయిత్యానికి యత్నించాడు. దీంతో తన తల్లి ప్రతిఘటించి తప్పించుకునేందుకు బయటకు పారిపోయింది. వెంటనే మామా..మామా.. అంటూ తన భర్తను పిలిచింది. అక్కడే ఉన్న తండ్రి ఆగ్రహించి కర్రతో కొడుకుపై దాడి చేయడంతో శ్రీధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఏ పని చేయకుండా జులాయిగా తిరుగుతూ తాగుడుకు బానిసై నిత్యం తల్లిదండ్రులను శ్రీధర్ ఇబ్బంది పెట్టేవాడని స్థానికులు తెలిపారు. గత రాత్రి కూడా తన కోరిక తీర్చాలంటూ మద్యం మత్తులో తల్లి పై అఘాయిత్యానికి పాల్పడడానికి యత్నించడంతో దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో తన కొడుకు అక్కడికక్కడే మృతి చెందాడని తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటన పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ తెలిపారు.

# 2597 కేసులు పరిష్కారం

- జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- రాజీమార్గమే రాజమార్గం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ జానకీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు14,ప్రభాతవార్త :** జాతీయ మెగా లోక్ అదాలత్ లో మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో 2,597 కేసులు పరిష్కారం అయినట్లు ఎస్పీ జానకీ తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా వివిధ రకాల కేసులు పరిష్కరించబడ్డాయని ఆమె కేసుల వివరాలు వెల్లడించారు. కోర్టు విచారణలో ఉన్నవి 252 కేసులుకాగా, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవీ యాక్ట్ కేసులు 564, పెట్టి కేసులు 1,491, కాంప్రమైజ్ కేసులు 193, సైబర్ కేసులు 97ఉన్నాయని అదేవిధంగా బాధితులకు వారి ఖాతాల్లో రూ.32,19,769 రీఫండ్ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ గత 15 రోజులుగా పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసినందువల్ల రాజీ మార్గం ఏర్పడిందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకూ ఇంటికే సత్వర న్యాయం జరిగిందని తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ, కేసుల పరిష్కారంలో ప్రతిరోజూ మానిటరింగ్ చేసిన అందరికీ త్వరలో రివార్డు అందజేస్తామని పేర్కొన్నారు.

## ఆత్మకూరులో అహింసా ధర్మ ప్రచార ర్యాలీ

**ఆత్మకూర్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఆదివారం రోజు ధ్యాన పిరమిడ్ కేంద్రం ఆధ్వర్యంలో అహింసా ధర్మ ప్రచార ర్యాలీని భారీగా నిర్వహించారు. పట్టణంలో నూతనంగా నిర్మించినటువంటి మూడు పిరమిడ్ ధ్యాన కేంద్రాలను పిరమిడ్ వ్యవస్థాపకులు పరిణతా పత్రీజీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పరిణత పత్రీజీ, బంగ్లా ఆంజనేయ రెడ్డి తదితరులు మాట్లాడుతూ



అహింసా ప్రచార ధర్మ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జీవహింస చేయకుండా మానవుడు అహింసా ధర్మ ప్రచార ర్యాలీకి ఆకస్తులు కావాలని వారు సూచించారు ధర్మాన్ని రక్షి స్తే ధర్మమే నిన్ను రక్షి స్తుంది అనే నినాదంతో పనిచేస్తున్న పిరమిడ్ ధ్యాన కేంద్రానికి ప్రజలు విశేషంగా తరలివచ్చి ధ్యాన కేంద్రాలలో ధ్యానం చేసి ఆయురారో గ్యాలను పెంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు అంతకుముందుగా పట్టణంలోని పురవీధుల గుండా పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా నుండి వివిధ ప్రాంతాలను తరలివచ్చిన పలువురు భారీ ప్రచార ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటుగా స్వప్న, వెంకటేష్, లక్షీ ్మకాంత్ రెడ్డి, సువర్ణ, రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన్మభూమి రుణం తీర్చుకోవాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

**ఆత్మకూర్ సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మభూమి ఋణం తీర్చుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా అన్నారు. ఆదివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 1995, 1996 విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు ఘనంగా సమ్మేళనం నిర్వహించు



ఉపాధ్యాయ బృందంతో పూర్వ విద్యార్థులు

కున్నారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా హాజరై మాట్లాడుతూ పుట్టిన ఊరు ఋణం తీర్చుకోవాలంటే అదృష్టం కావాలని అందుకు సంబంధించిన పూర్వ విద్యార్థుల మందిరం కలిసి ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాజంలో విద్య ద్వారానే సమాజ అభివృద్ధి చెందే విషయాన్ని గుర్తించి విద్యాభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులే కాకుండా పట్టణంలోని ప్రముఖులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పూర్వ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా పూలమాలలో శాలువాలతో సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆహ్లాదంగా గడిపారు.

## ప్రతి బూత్‌లో బూత్ కమిటీలు పటిష్టంగా ఉండాలి

**దామరగిద్ద, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో బిజెపి సేవ పక్షం మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూత్‌లో బూత్ కమిటీలు పార్టీ పటిష్టంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి బూత్‌లో సేవా క్రమ కార్యక్రమాలు నిర్వహించాలని కోరడం జరిగింది. మండల కన్వీనర్ వెంకట్ రాములు గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ



మండల కన్వీనర్ వెంకట్ రాములు గౌడ్

జన్మదినం మండలలో ప్రతి బూత్‌లో నిర్వహించి కేంద్ర పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, రాష్ట్ర బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ వెంకట్ రాములు గౌడ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ రావు, అబ్దుల్ నబి, కో కన్వీనర్ మాణిక్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నేడు ధర్నా

**అయిజ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** పట్టణంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ నేడు ఐజ పట్టణంలో పలు కార్యాలయాలు ముట్టడిస్తూ ధర్నా నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించి ధర్నా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తరిలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి పట్టణంలోని పల్లి



కాలనీ వాసులతో మాట్లాడుతున్న అఖిల పక్ష నాయకులు

కాలనీలో చిన్నపాటి వర్షం వచ్చిన చెరువులను తలపిస్తున్న అధికార యంత్రాంగం గాని అధికార ప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని అలాగే మండల పరిధిలో గ్రామాలకు వెళ్ళవలసిన రహదారులు నిర్మాణం చేపట్టడం లేదని అన్నారు. అలాగే ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, సాకలి ఆంజనేయులు, నారదొడ్డి వెంకట రాములు, జగపతి రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తాహేర్ తొ పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్‌కు ఎంపికైన ఉద్యోగులకు సన్మానం

**మహబూబ్‌నగర్ సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ బాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపీడీవో ఆఫీస్ భూత్పూర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బాలరాజుని అదేవిధంగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఫుట్ బాల్ పోటీలకు వ్యవసాయ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి. శశిధర్ రెడ్డిని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ వాకింగ్ మిత్ర బృందంతోపాటు బ్యాడ్మింటన్



ఉద్యోగులను సన్మానిస్తున్న సంఘం నాయకులు

క్రీడాకారులతో కలిసి క్రిస్టియన్ పల్లి ఎంవిఎస్ డిగ్రీ కాలేజ్‌లోని ఇండోర్ స్టేడియంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూ, సమాంతరంగా మీరు క్రీడల పట్ల చూపెడుతున్న స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని, మీరు ఎంచుకున్న క్రీడల్లో జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవి, టీచర్ శ్రీకాంత్, హర్ష, సోమేశ్వరరెడ్డి, ఎంవిఎస్ కళాశాల వాకింగ్ బృందం భగవంతు, వెంకటయ్య, చెన్నారెడ్డి, బాలరాజు, రఘు, నరసింహ, సాయి శంకర్, చిన్న రఘు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం... కేసు నమోదు

**లింగాల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** కెసి తాండకు చెందిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ కథనం మేరకు మండలంలోని కెసి తాండకు చెందిన అరెకంటి లక్షి ్మ (45) అనే మహిళ ఈ నెల 12 తారీఖున తన భర్త కురుమయ్యతో కుటుంబ విషయంలో గొడవలు జరిగాయి. భర్త మేకలు కొట్టుకొని పొలం వద్దకు వెళ్ళి తిరిగి సాయంత్రం ఇంటికి రాగా నా భార్య కనిపించలేదని తెలిపారు. గ్రామంలోని వివిధ చుట్టూ పక్కల గ్రామాల్లో, బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకి తెలియలేదని తెలిపారు. తన భర్త కురుమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.



అదృశ్యమైన మహిళ

# రహదారి ఇలా.. ప్రయాణం సాగేదెలా..

**ఖిల్లా ఘనపురం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రం నుండి మహబూబ్నగర్ వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది దీంతో ప్రయాణికులు పలు అవస్థలకు గురవుతున్నారు. గతంలో వెంకటంపల్లి కమాలుద్దీన్పూర్ ఆగారం గ్రామాలకు చెందిన రైతులు తమ గ్రామాల చెరువులను నింపడానికి పిల్లి వాగు నుండి కొంత భాగం వాగును మళ్లించి సాగునీటిని తీసుకుపోయారు దీంతో ఇక్కడ బ్రిడ్జిని నిర్మించాలని కోరడంతో గత ప్రభుత్వంలో ఈ వాగు పై బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జ్ కి రెండు వైపులా బీటీ మంజూరు కాకపోవడంతో అలాగే వదిలేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న 200 మీటర్ల బిటిని మంజూరు చేయలేకపోతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు వందల వాహనాలు వెయ్యి మందికి పైగా ప్రయాణికులు ఈ రోడ్డుపై బస్సులు ఆటోలపై ప్రయాణిస్తున్నారని రెండు



గుంతల మయంగా మారిన ప్రధాన రహదారి

వైపులా గుంతల మయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చిందంటే రోడ్డు గుంతలు బురద మయంగా మారి ఎక్కడ జారిపడతామో అని భయం భయంగా వెళ్ళవలసి వస్తుందని, ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరిగాయని అయినా కూడా సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ తాము వందల కోట్లు తీసుకొచ్చి పనులు చేయిస్తున్నామని ఊకదంపుడు ఉట్టి మాటలు చెబుతున్నారని 200 మీటర్ల బిటిని మంజూరు చేయించలేకపోతున్నారని విమర్శిస్తున్నారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

## 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

### వల్లూరు ఎస్సీ హాస్టల్ లో తల్లిదండ్రులతో వార్డెన్ సమావేశం

**ఇటిక్యాల సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మార్చి నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహిస్తుండగా వల్లూరు హాస్టల్ లో ఉంటూ పదవ తరగతి చదివే విద్యార్థులలో మంచి ఫలితాలు సాధించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై చొరవ తీసుకోవాలని వల్లూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ నరేష్ తల్లిదండ్రులకు సూచించారు. ఎర్రవల్లి మండల పరిధిలోగల వల్లూరు ఎస్సీ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు హాస్టల్ వార్డెన్ నరేష్ పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాస్టల్



హాస్టల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమైన వార్డెన్ నరేష్

లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు భోజనంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని. మెనూ ప్రకారం భోజనం పెట్టేందుకు కూడా విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తల్లిదండ్రులకు వివరించారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల చదువుపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు అలాగే ప్రతి నెల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ. దసరా సెలవుల అనంతరం వెంటనే వసతి గృహాలకు విద్యార్థులను పంపేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని. విద్యార్థుల భవిష్యత్తు. చదువులో మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు పేరెంట్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకరించాలని హాస్టల్ వార్డెన్ నరేష్ సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు..

## టియుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌కు ఘన సన్మానం

### టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల కోసం నిరంతరం పోరాటం రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

### పాత్రికేయ విలువలు కాపాడాలి సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసులు

**పెబ్బేరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** పెబ్బేరు ఉమ్మడి మండలాలలో 37 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న ఎన్.శ్రీనివాసులు, 1988 సంవత్సరంలో తన పాత్రికేయ వృత్తి ఎంచుకొని, ఉదయించే సూర్యుడిలా ఉదయం పేపర్లో కలమే ఆయుధంగా ప్రయాణం మొదలు పెట్టి. ఆంధ్రప్రభలో ప్రబోధించే పాత్రికేయుడిగా కాంతిని వెలిగించి. వాస్తవాలను వ్రాసే వార్త శీనన్నగా విరాజిల్లి..రాష్ట్ర ఆత్మగౌరవ పత్రికలో అందరిని ఆప్యాయంగా పలకరించే నమస్తే శీనన్నగా నడుస్తూ...శ్వాస ఉన్నంతవరకు కలం వదిలిపెట్టని విక్రమార్కుడిలా, నాడు వార్తా శీనన్నగా..నేడు నమస్తే శీనన్నగా..యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా



రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌కు ఘన సన్మానం

ఉంటూ అందరి మనోభావాలను గౌరవిస్తూ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా..మా వెన్నంటూ ఉంటూ పాత్రికేయ విలువలను కాపాడుతూ...సలహాలు సూచనలు ఇస్తూ కలంతో ప్రజలు గళం విప్పేలా కథనాలు ఎన్నో రాస్తూపాత్రికేయ వృత్తికే...జీవితం అంకితం చేసిన మా 37 సంవత్సరాల సీనియర్ పాత్రికేయులు వార్తా శీనన్నకు టియుడబ్ల్యూజె ఐజేయుకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా పెబ్బేర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన సభకు టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందున నారాయణదాస శ్రీనివాసులు కు రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, సీనియర్ పాత్రికేయులు బాలస్వామి, కొంతం ప్రశాంత్, జిల్లా కోశాధికారి మన్యం, నియోజకవర్గ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పి.బాలారాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి పరశురాం, ఉపాధ్యక్షులు పూజారి గోపాల్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా మెమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని, జర్నలిస్టుల సమస్యలకు ముందుండి పోరాడుతానని, దేశంలోనే పెద్ద యూనియన్‌లో (టియుడబ్ల్యుజె ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ టియుడబ్ల్యూజే నాయకులు బలపల రమేష్, కిరణ్ కుమార్ గౌడ్, ప్రకాష్, అతిక్, తరుణ్, ఎల్లస్వామి, గోపాలకృష్ణ, నగరాములు, గోవిందు, శ్రీరంగాపూర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## మక్తల్‌లో టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మంత్రి

### గురువులు సమాజానికి మార్గదర్శకులు - క్రీడలు ఆరోగ్యానికి ప్రతీక : మంత్రి శ్రీహరి

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ కేంద్రంలోని మినీ మైదానంలో కంట్రీ క్లబ్ వ్యవస్థాపకులు లక్షీ ్మనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌ను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువులు కేవలం విద్యనే కాకుండా సమాజానికి మార్గదర్శకులు. క్రీడలు ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గురువుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఒక మంచి ఆవిష్కరణ అని కొనియాడారు. ప్రభుత్వం క్రీడలకు అవసరమైన అన్ని విధాల



క్రీడాకారులతో మంత్రి వాకిటి శ్రీహరి

ప్రోత్సాహం అందిస్తూనే ఉంటుందనీ అలాగే, ఈ తరహా కార్యక్రమాలు విద్యావేత్తల మధ్య ఐక్యత, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కలిగిస్తాయని, మక్తల్ నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతిభావంతులు మరింత ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డివై ఎస్ఓ వెంకటేష్ శెట్టి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్న స్థితిలో భూత్పూర్ బీసీకాలనీ రోడ్లు

### - అడుగేస్తే అధోగతే.. అస్తవ్యస్థ రోడ్లపై నడవాలంటేనే జంకుతున్న కాలనీవాసులు

### - పలుమార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు

**భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయికి ఎదిగిన భూత్పూర్ మున్సిపాలిటీలో కొన్ని వార్డులు మారుమూల పల్లెటూళ్లను తలపిస్తున్నాయి. జాతీయ రహదారికి కూడలిగా ఉంటూ పట్టణ స్థాయికెదిగిన భూత్పూర్ పట్టణ మున్సి పాలిటీ అభివృద్ధిలో జాతీయ స్థాయిలో రెండుమార్లు ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు దక్కించుకుంది. ఇది నాణ్యానికి ఒకవైపు మాత్రమే. మరోవైపు కోణంలో చూస్తే మూడు, తొమ్మిదోవార్డులు రోడ్లు అస్తవ్యస్థంగా మారి నడవడానికి సైతం పనికిరాకుండా పోయాయని ఆయా వార్డుల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలోని తొమ్మిదోవార్డు బీసీకాలనీ సగం రోడ్లు అధ్వాన్నస్థితికి చేరుకున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యాడని పలువురు కాలనీవాసులు పెదవి విరుస్తున్నారు. చినుకుపడితే చాలు చిత్తడిచిత్తడిగా మారి నడవడానికి సైతం వీల్లేకుండా పోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బీసీ కాలనీలోని మజీద్ నుంచి బీసీకాలనీ పంచవటి రోడ్ వరకు రోడ్లు గుంతల మయం, గతుకులమయంగా మారాయి. గుంతలు, గుంతలేర్పడి పాదచారులు సైతం నడవలేని స్థితికి చేరుకున్నాయి. ఇక ద్విచక్రవాహనాలైతే సరేసరి. వాహనాలు స్లిప్ అయి కిందపడిపోయే ప్రమాదమేర్పడిందని కాలనీవాసులు పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత వార్డు అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నప్పటికి పట్టించు కోవడంలేదని విమర్శలు కాలనీవాసుల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మట్టిరోడ్ల స్థానంలో బీటీ రోడ్లను ఏర్పాటు చేసి తమను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని బీసీ కాలనీవాసులు కోరుతున్నారు.



బీసీకాలనీలోని మజీద్ నుంచి పంచవటీ రోడ్ దుస్థితి



అనసూయమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి

## అనసూయమ్మకు మాజీ మంత్రి నివాళి

**జడ్చర్ల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి జడ్చర్ల మున్సిపల్ పరిధి 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కీ.శే. అనసూయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్షీ ్మ రవీందర్ అనసూయమ్మ ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విహార యాత్రలో విద్యార్థులు

## విహారయాత్రలో ఆలయాలను సందర్శించిన తపోవన్ విద్యార్థులు

**దేవరకద్ర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం, డోకూర్ సమీపంలోని తపోవన్ హాస్టల్ పాఠశాల విద్యార్థులు శనివారం విహారయాత్రకు బయలుదేరారు. ఈ యాత్రలో భాగంగా శ్రీరంగాపూర్ టెంపుల్, బీచ్పల్లి టెంపుల్, దేవాలయాలను మరియు జూరాల ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా తపోవన్ పాఠశాల ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయాలలో భాగంగా పురాతన ఆలయాలు, వాటి విశిష్టతలు, తదితర విషయాలపై విహార యాత్రల ద్వారా అవగాహన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపోవన్ హాస్టల్ విద్యార్థులు, ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు, చంద్రయ్య, నరసింహులు, పావని, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్న వీపనగండ్ల ఎస్సై

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ

**వీపనగండ్ల సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీపనగండ్ల ఎస్సై కి రాణి ప్రజలను కోరారు. ఆదివారనాడు మండలంలోని గోపాల్దిన్నె గ్రామంలో సైబర్ క్రైమ్ నేరాలపై ఆమె ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో యువత మత్తు పదార్థాలకు గురి అవుతున్నారని వాటితోపాటు పేకాట లాంటి వాటికి కూడా లోనై వ్యసనాలకు గురి అవుతున్నారని అలాంటి పరిస్థితులు గ్రామీణ ప్రాంతంలో తలెత్తకుండా ప్రజలు అప్రమత్తమై ఎవరన్నా అలాంటి వ్యవహారాలు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. అదేవిధంగా చిన్నచిన్న తగాదాలకు గురై ఒకరిపై ఒకరు గొడవలకు దిగడం లాంటి పరిస్థితులకు పోకుండా ఏమైనా చిన్న చిన్న విషయాలు ఉంటే పోలీస్ స్టేషన్కు వచ్చి పరిష్కరించుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. గ్రామీణ ప్రాంతంలో యువత మత్తు పదార్థాలకు గురై అనేక అనర్థాలకు దారి తీస్తున్నారని దాన్ని గమనించి ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని ఆమె ఈసందర్భంగా ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఏఎస్ఐ ఆంజనేయులు



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**నారాయణపేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట పోలీసులు జిల్లా కేంద్రంలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 5 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల లివర్, గుండె, మెదడు పనితీరుపై దుష్ప్రభావాలు పడతాయి మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఆర్థిక నష్టం కుటుంబ కలహాలు జరుగుతాయి. యువత భవిష్యత్తు చదువు, ఉద్యోగం జీవిత లక్ష్యాలు నాశనం కావచ్చు అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండాలని కుటుంబం ఆనందంగా సమాజం శాంతిగా ఉండాలంటే మద్యానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## పుట్టుచీర కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి

**పెబ్బేరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన కార్యక్రమానికి దేవరశెట్టి రాధిక మహేష్ వారి ఆహ్వానం మేరకు వారి కుమారుడు హిమష్, కూతురి రష్మిత పుట్టుచీర, పుట్టుపంచ కార్యక్రమంలో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, మహేశ్వర్ రెడ్డి, వడ్డె ఆంజి, బోట్టు శ్రీను, రాజేష్, అశోక్, పాతపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండల ఉపాధ్యాయుల ఘన విజయం

**ఊట్కూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మక్తల్ మినీ స్టేడియంలో జరిగిన మక్తల్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ఊట్కూర్ మండల టీచర్స్ జట్టు విజేతగా నిలిచింది. జిల్లా డివైఎస్ఓ శెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో కృష్ణ, నర్వ, మక్తల్, ఊట్కూర్, మాగనూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైనల్లో ఊట్కూర్ మండల టీచర్స్, మక్తల్ మండల టీచర్స్‌తో తలపడగా ఉత్కంఠభరిత పోరులో ఊట్కూర్ జట్టు విజయం సాధించింది. కెప్టెన్ బనేష్ నాయకత్వంలో ఉపాధ్యాయులు అద్భుతంగా రాణించగా, ట్రోఫీని కైవసం చేసుకున్నారు. విజయానందంలో కెప్టెన్ బనేష్ జట్టు సభ్యుల సమిష్టి కృషే విజయానికి కారణమని పేర్కొన్నారు. ఫైనల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా విక్టర్ పాల్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా సత్యపాల్ ఎంపికయ్యారు. ఈ టోర్నీలో ఆనంద్, రమేష్, కేశవులు, హర్షద్, గోపాల్, నర్సింలు, మహేష్, శ్రీధర్, సాయిలు తదితరులు విశేషంగా రాణించారు.



ఉపాధ్యాయులకు మెమెంటో అందజేస్తున్న దృశ్యం

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**నారాయణ పేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్ పాఠశాలలో 1990,91లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు విఠల్ రావు ఆర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఉపాధ్యాయులు మల్లికార్జున్, శ్రీనివాస్ ఘనప, ప్రభాకర్, నాగమ్మ, నారాయణ, కే.నారాయణ, అంబర్నాథ్, పద్మమ్మ, రామ్ చరణ్, బ్రహ్మయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందించి మృతి చెందిన ఉపాధ్యాయులు కృష్ణ భగవాన్, సత్యనారాయణ, పద్మమ్మతో పాటు విద్యార్థులు సత్యమ్మ, సుజాత, నర్సింహారెడ్డి, మంజుశ్రీలకు నివాళులర్పించారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 34 ఏళ్ల తర్వాత మీరు మమ్మల్ని గుర్తించి సన్మానించడం హృదయాన్ని హత్తుకునే విషయం మీరు మున్ముందు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సమావేశంలో సతీష్, కృష్ణ పవాడి, రాజేష్, నరసింహారావు, తిరుపతి, నరేందర్, కుషాల్, సంగీత, సంధ్యారాణి, గీత, వెంకట రాజేశ్వరి, వెంకటేష్, రఘురాంగౌడ్, వినోద్, రమాకాంత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ నాయకుడు, సోనా సీడ్స్ అధినేత లడ్డాభాయ్ కూతురు, యువనాయకుడు సాబేర్ చెల్లెలి వివాహం భూత్పూర్ పట్టణ శివారులోని పాల్‌కొండ మారుతీగార్డెన్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు పలు పార్టీల నాయకులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పార్టీ ఇతర నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్, టి మురళిధర్‌గౌడ్, మనెమోని సత్యనారాయణ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, మూష బాలస్వామి, ఆగిరి సత్యం, యాదిరెడ్డి, ముడా మాజీ డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూషసాయిలు, మాజీ కౌన్సిలర్లు బాలకోటి, రామకృష్ణ, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు అజ్జు, జాకీర్‌లతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి, జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి ఫారూక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## గురువులు దైవ సమానులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** గురువులు దైవ సమానులని తమను గుర్తుపెట్టుకొని సన్మానించడం సంతోష దాయకమని సమాజంలో సద్భావాన న్యాయం ధర్మంతో ఎలా నడుచుకోవాలనే జ్ఞానాన్ని భోదించే మార్గ దర్శకుడు గురువని ప్రతి ఒక్కరు తల్లి దండ్రుల సేవ చేయాలని, తాము విద్యా నేర్పిన శిష్యులు అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో ఉండటం అభినందనీయమని ఎన్ని సంవత్సరాలు గడిచిన విద్యా నేర్పిన గురువులను గుర్తు పెట్టుకొని చేసిన ఈ సత్కారం ఆస్కార్ అవార్డ్‌తో సమానమని విశ్రాంత ప్రిన్సిపాల్ విఠల్ రావ్ నామాజీ విఠల్ రావ్ ఆర్యా అన్నారు. ఆదివారం శీల గార్డెన్‌లో నిర్వహించిన 1983 సంవత్సరం పదవ తరగతి 1985 సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువులకు సన్మాన కార్యక్ర మం నిర్వహించారు తమకు విద్యనేర్పిన గురువులు విఠల్ రావ్ నామజీ, పోలప్ప విఠల్ రావ్ ఆర్యా బుగ్గప్ప లక్షి మ్నారాయణ వెంకటమ్మ, దౌలత్, మల్లికార్జున్ బన్సీ కుమార్‌లను పూలమాల శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కారించారు. అంతకు ముందు ఎస్పి బాలు అభిమాన సంఘం చిన్నారులు చేసిన నృత్యం చూపరులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో మాణిక్ ప్రభు, ఉదయబాను, శ్యామ్ సుందర్ గౌడ్, సరాఫ్ నాగరాజ్, కాకర్ల భీమయ్య, పళ్ళ వెంకట్రాములు, సురేష్, లొంటే అరకంచి రవి, సదానంద్ చారి, సోమశేఖరయ్య, పూసల్ రఘు తదితరులు పాల్గొన్నారు.



గురువులతో విద్యార్థులు

## బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ఫీజు రియంబర్మెంటు బకాయి నిధులలో కనీసం 12 వేల కోట్లు తక్షణమే విడుదల చేసి మిగతా బకాయిలను విడతల వారీగా ఇవ్వాలని ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యాలు సమాఖ్య చైర్మన్ రమేష్ బాబు ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కను కలిసి అడిగినా పట్టించుకోకపోవడం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రకు నిదర్శనమని బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ అన్నారు. ప్రజా పాలన గొప్ప పాలన అంటూ గొప్పలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం, విద్యావ్యవస్థలు నీరు కార్చడం అంటే భవిష్యత్ తరాల జీవితాలను అంధకారంలోకి నెట్టడమేనని మండిపడ్డారు. ప్రజాకర్షణ పథకాలకు నిధులు కేటాయించడానికి ఉంటాయి కానీసమాజ అభివృద్ధిలో కీలక భాగమైన విద్యా వ్యవస్థకు నిధులు కేటాయించడానికి మనసు ఒప్పదా అని మండిపడ్డారు. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేనియెడల బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## తేరు మైదానాన్ని అబద్ధాలకు అడ్డాగా మార్చిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి భాగం..

చేయలేదని సంపత్ కుమార్ అన్నారు. సీడ్ పత్తి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేసింది నేను అని మొన్నటికి మొన్న రైతు కమిషన్ సభ్యుల సమక్షంలో రైతులతో మీటింగ్ పెట్టి వారికి న్యాయం చేయాలని చూసిన విషయాన్ని మరిచిపోయావా కేటీఆర్ అన్నారు. నిన్న జరిగిన గద్వాల్ సభ అబద్ధాలకు కేంద్రంగా ఉంది అని అట్టర్ ఫ్లాఫ్ అయిందని జనాన్ని సమీకరించడం కోసం డబ్బులు పంచడం ప్రజలందరూ చూశారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారని సంపత్ కుమార్ అన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**అలంపూర్, సెప్టెంబరు14, ప్రభాతవార్త:** మండలంలోని గొంది మల్ల రోడ్డులోని స్మశాన వాటిక సమీపంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ రవిబాబు తెలిపారు. వారి నుంచి రూ. 1320, 52పేక ముక్కలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### శ్రీ అంబాత్రాయ క్షేత్రంలో

# దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**ముస్తాబు అవుతున్న క్షేత్రం**

**అమావాస్య రోజు 21 నుంచి భవానీ మాల ధారణ**

**భక్తుల కోసం ముమ్మర ఏర్పాట్లు**

**శ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి**

**ఊట్కూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామం శ్రీ అంబాత్రయ క్షేత్రం లో జరిగే దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి సర్వం సిద్దంచేస్తున్నారు. బ్రహ్మో త్స వాలకు సంబందించిన గోడ పత్రికను ఆదివారం భక్తులతో కలిసి ఆదిత్య పరశ్రీ స్వామి ఆవిష్కరించారు. ఈనెల 21 నుండి దుర్గ భవాని మాలలు ప్రారంభం ఆదివారం అమావాస్య 21వ తేదీ చాలా మంచి రోజు ఆ రోజు నుండే దీక్షలు వేయాలనుకునేవారు వేసుకోవచ్చునని తెలిపారు. దీక్షలు ధరించే భవానీలకు సంబంధించిన మాలలు ప్రారంభం ఆదివారం అమావాస్య 21వ తేదీ చాలా మంచి రోజు ఆ రోజు నుండే దీక్షలు వేయాలనుకునేవారు వేసుకోవచ్చునని తెలిపారు. దీక్షలు ధరించే భవానీలకు సంబంధించిన మాలలు, వస్త్రాలు క్షేత్రంలోనే లభిస్తాయని తెలిపారు. 22న గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుండి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగిస్తూ అంబాత్రయ క్షేత్రానికి చేరుకుంటుంది. 22న అమ్మవారు శైలపుత్రి అలంకరణలో దర్శనం ఇస్తుందని ఈ సందర్భంగా శతచండి హోమం నిర్వహించి లక్ష కమలార్చన చేస్తారు. 23న బ్రహ్మచారిని అలంకరణ, బిల్వార్చన, 24న చంద్ర ఘంటా అలంకరణ, తులసి అర్చన, 25న కూష్మాండఅలంకరణ, కుంకుమార్చన, 26 న స్కందమాత అలంకరణ, కస్తూరి అర్చ న, 27 న కాత్యాయని అలం కరణ, గందార్చన, 28 న కాళరాత్రి అలంకరణ, పసుపు అర్చన, 29 న మహాకాళి అలంకరణ, పుష్పార్చన, 30 నసిద్ధిదాత్రీ అలంకర ణ, సువర్నారచన కార్యక్ర మాలతో ప్రతి రోజు అమ్మవారి ఊరేగింపు దర్శనం ఉంటుందని వివరించా రు. అలాగే 108 అఖండ జ్యోతులు ,1,108 దేవి అష్టోత్తరాలు, 2,108 దివ్య అభిషేకం హారతులు నిర్వహిస్తారు. మాలా దా రణ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా విశేష భజన లు, నాట్య ప్రదర్శన లు, నృత్యాలు ఉంటాయని తెలిపారు. అక్టోబర్ 2 న అమ్మ వారి చీర, లడ్డు వేలం ఉంటుందని తెలిపారు. దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఆదిత్య పరాశ్రీ స్వామి

### హరికథ సినిమా విడుదల

## పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి

**నవంబర్ 7న విడుదల కానున్న మూవీ సూపర్ హిట్ కావాలన్న మంత్రి**

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ఐరావత సినీ కల్చర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మితమైన హరికథ సినిమా విడుదల తేదీ పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా యువజన, మత్స్య శాఖామంత్రి డా. వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. నవంబర్ 7వ తేదీన హరికథ సినిమా విడుదలవుతుందని ప్రకటించారు. మక్తల్ ప్రాంత వాసులతో రూపొందించబడిన హరికథ సినిమా భారీ స్థాయిలో సూపర్ హిట్ అయి, ఈ ప్రాంత వాసులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. దర్శకుడు అనుదీప్ రెడ్డితో పాటు నిర్మాతలు రంజిత్ గౌడ్, వివేకానంద ,రాఘువేందర్, కవిత.. అందరూ ఈ ప్రాంత వాసులేనని, చాలావరకు మక్తల్ నియోజకవర్గం లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్‌లలో సినిమా ఆవిష్కరించారని, పూర్తిగా కుటుంబ సభ్యులందరూ కలిసి సినిమాను ఎంజాయ్ చేయవచ్చని, నవంబర్ 7వ తేదీన విడుదలవుతున్న హరికథ సినిమాను ఈ ప్రాంతవాసులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ వీక్షించాలని కోరారు. చిత్రదర్శకుడు అనుదీప్ రెడ్డి మాట్లాడుతూ హరికథ సినిమా వినూత్నమైన సినిమా అని, అన్ని వర్గాలకు నచ్చే కుటుంబ ప్రేమ కథా చిత్రం అని, ఎక్కడ రాజీ పడకుండా అందరికీ నచ్చేలా తీశామని తెలిపారు, నిర్మాతలు మాట్లాడుతూ దర్శకుడు చెప్పిన కథ చాలా బాగుందనిర సినిమా చాలా బాగా వచ్చిందని, నవంబర్ ఏడో తేదీన రిలీజ్ అవుతున్న సినిమాను ప్రజలందరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో హరికథ సినిమా నటులు కిరణ్ ,రంజిత్, సజ్జన్, అఖిల్ రామ్, లావణ్య, కీర్తి, భాస్కర్, కృష్ణ, ఇతర సాంకేతిక నిపుణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సినిమా విడుదల తేదీ పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

## ఎత్తిపోతల పతకం పరిహారం పెంపుతో రైతుల హర్షం

**ఊట్కూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. పథకం ప్రభావంతో తమ భూములు పోతాయని ఆందోళన చెందిన రైతులు గత కొన్ని రోజులుగా ధర్నాలు, రాస్తా రోకోలు నిర్వహిస్తూ సరైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పోరాటాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఒక మెట్టు దిగి, ప్రతి ఎకరాకు రూ. 20 లక్షల నష్టపరిహారం ఇవ్వడానికి అంగీకరించింది. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యంగా ఊట్కూర్ మండల పరిధిలోని ఏడివెల్లి గ్రామ రైతులు మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి తమ కృతజ్ఞతలు తెలిపారు. భూములు కోల్పోవడం మాకు చాలా బాధాకరం. కానీ ఇప్పుడైనా ప్రభుత్వం మా విన్నపాన్ని గుర్తించి ఎకరాకు 20 లక్షలు పరిహారం ప్రకటించడం మాకు ఊరటనిచ్చింది. ఇంతకాలం చేసిన మా పోరాటానికి ఇది ఫలితం" అని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ –రైతుల సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ విస్మరించదు. ఎత్తిపోతల పథకం అమలు వల్ల రైతులు నష్టపోకుండా, తగిన నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతుల కృషికి న్యాయం జరగడమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ నిర్ణయంతో పథకం ప్రభావిత గ్రామాల్లో రైతులకు ఊరట లభించింది. ఇకపై ఎత్తిపోతల పథకాలు అమలు చేసే సమయంలో రైతుల మాట వినడం ఎంత ముఖ్యమో ఈ సంఘటన మరోసారి నిరూపించింది.



మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు

## భూత్పూర్‌లో ఘనంగా ముస్లింల మిలాద్-ఉన్-నబీ ర్యాలీ

**-మజీద్‌లో అన్నదానం..రక్తదాన శిబిరాలు**

**భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ముస్లింల ఆరాధ్యదైవం మొహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం భూత్పూర్ పట్టణ ముస్లింలు, ముస్లిం మతపెద్దలు, యువకులు రహమత్ నౌజవాన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా మజీద్‌లలో రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జామియా మజీద్, బీసీకాలనీలోని మదీనామజీద్‌లో నిరహిం చిన రక్తదాన శిబిరాన్ని భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ ప్రారంభించారు. పట్టణ కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో మజీద్ కమిటీల అధ్యక్షుడు షర్ఫొద్దీన్, కార్యదర్శి అహ్మద్‌లతో ఇతర కమిటీ సభ్యులు యాసిన్, జహంగీర్, ఖాసిం, నయీమ్, అప్సర్, జమీర్, ఆసద్, సాబేర్, రహమత్, అక్తర్, ఖాదర్, ఇబ్రహీం, అశ్వక్, మొహ్మద్ మహిమూద్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న ముస్లిం యువకులు

## కబడ్డీ జిల్లా సబ్ జూనియర్ జట్ల ఎంపిక

**ముఖ్యఅతిథిగా హాజరైన కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండారి శాంతి కుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు ఆదివారం ఎంపిక చేశారు. మహబూబ్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ మండలాల నుండి దాదాపు 200 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపికల శిబిరాన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రబబుల్స్‌గా 18 మంది బాలురు, 18 మంది బాలికలు ఎంపిక చేయబడ్డారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బి. శాంతికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, పాల్గొన్న క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం కూడా పెరుగుతుందని, బాగా రానించి రాష్ట్ర జాతీయ స్థాయిలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కురుమూర్తి గౌడ్, దామోదర్ రెడ్డి, రాములన్న, రామచంద్రయ్య, ముత్యమన్న, శ్రీహరి, ఉమామహేశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, నర్సింలు, బాలరాజయ్య, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, గణేష్, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన కబడ్డీ క్రీడాకారులు



శాంతి కుమారును సన్మానిస్తున్న నిర్వాహకులు



వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

### అనుబంధాన్ని గుర్తించి..

## ఆడ బిడ్డను ఆశీర్వదించి..

**తన దగ్గర పనిచేసి దశాబ్దం క్రితం మరణించిన డ్రైవర్**

**కూతురి వివాహానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరు**

**జడ్చర్ల, భూత్పూర్ , సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం అమిస్తాపూర్ కి చెందిన ఇబ్రహీం పదేళ్ల క్రితం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి దగ్గర డ్రైవర్ గా పని చేసే సందర్భంలో హార్ట్ స్ట్రోక్ తో మరణించాడు. ఆ సమయంలో ఇబ్రహీం కుటుంబానికి మాజీ మంత్రి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. అంతటితో మర్చిపోలేదు. ఆదివారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో డ్రైవర్ ఇబ్రహీం కూతురు వివాహ వేడుకకు మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దం తరువాత కూడా మరిచిపోకుండా తన దగ్గర పని చేసిన డ్రైవర్ ఇబ్రహీం కుమార్తె వివాహానికి హాజరై మాజీ మంత్రి తన గొప్ప మనసు చాటుకున్నారు. తండ్రిని కోల్పోయిన ఆడబిడ్డ పెళ్లికి వెళ్లడాన్ని బాధ్యతగా, కర్తవ్యంగా భావించి పెద్ద దిక్కుగా వెళ్లి నిండు మనసుతో ఆశీర్వదించడంతో కార్యకర్తలు, నాయకులు లక్ష్మారెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాజెక్టులకు జలకళ

మొదటి పేజీ తరువాయి భాగం..

విడుదల చేస్తున్నారు. మొత్తంగా అవుట్‌ఫ్లో 82,813క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.

**883అడుగులకు చేరిన శ్రీశైలం..**

శ్రీశైలం డ్యాం నిండుకుండను తలపిస్తున్నది. గత నాలుగు రోజులుగా 7గేట్ల ద్వారా నిరంతరంగా దిగువకు నీటిని విడుదల చేస్తుండగా ఆదివారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు 7గేట్లను 10అడుగులు మేర ఎత్తి నీటి విడుదల చేశారు. డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 883.90అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 209.1579 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల పవర్ హౌజ్ నుంచి 40613, గేట్ల ద్వారా 41808 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 40,014 క్యూసెక్కులు వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 65,876క్యూసెక్కులు, గేట్ల ద్వారా 192990క్యూసెక్కులు విడుదల చేశారు. మొత్తంగా డ్యాంకు 2,53,442క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, 2,58,866క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదైంది.

### భూ నిర్వాసితులను అండగా

## కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి భాగం..

కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల బ్రతుకుల్లో పండుగ తెస్తామని తెలిపారు. నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు ముఖ్యమంత్రి కలల ప్రాజెక్టు అని దీనిని నెరవేర్చి ప్రజల కన్నుల్లో ఆనందాన్ని నింపడమే ముఖ్యమంత్రి దేయమన్నారు. గత 62 రోజులుగా నడుస్తున్న రిలే దీక్షలను మంత్రి శ్రీహరి ,కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్య క్షులు కుంభం శివ కుమార్ రెడ్డి నిమ్మరసం అందజేసి దీక్షలను విరమింప చేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులతో బాటు భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు మచ్చేందర్, ఉపాధ్యక్షులు ధర్మరాజు గౌడ్, భూ నిర్వాసితుల సంఘం సలహాదారులు గోపాల్, బలరాం మాట్లాడారు. భూ నిర్వాసితుల డిమాండ్ నెరవేర్చడం హర్షనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి



మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పేదోడి పార్టీయని కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతీయ పార్టీయని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తిచేసి లక్ష 25 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ నియోజకవర్గాల రైతులు తమ వ్యవసాయ భూములను ఇచ్చేందుకు ఒప్పుకోవడంతో తొందరలో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూపాయలు 20 లక్షలు ఇస్తామనడంతో భూములు కోల్పోతున్న రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. గత పాలకులు జీవో శిక్షణను చూపించి నారాయణపేట జిల్లా రైతులని ప్రజలని మోసం చేశారని మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో సాగునీటికి తాగునీటికి జిల్లా వాసులు పడుతున్న కష్టాలను ఈ ప్రాంత కరువు పరిస్థితిని గమనించి రూపాయలు 43 50 కోట్ల నిధులతో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి లక్ష25వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. నారాయణపేట జిల్లా ప్రజలకు తాగునీరు సాగునీరు అందించే కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని ఈ ప్రాంత అభివృద్ధి వ్యతిరేకిస్తూ కొందరు అడ్డంకులు సృష్టించి రైతులను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారన్నారు. అవన్నీ పక్కనపెట్టి రైతులు సంతోషపడే విధంగా 20 లక్షల నష్టపరిహారం ఇవ్వడంతో ఎత్తిపోతల పథకానికి రైతులు భూములను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రం అభివృద్ధి పథకంలో నడిపి స్తున్న దన్నారు. నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులతో బాటు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నాగభూషణం

## కళాకారులకు సంక్షేమ పథకాలు అందచేయాలి

### -ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం

చౌటకూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: కళలు ప్రజలకు వారిధిగా నిలవాలని, కార్మిక, కర్షక సమస్యలపై నిరంతరం పనిచేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏ నాగభూషణం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శివంపేటలో ప్రజా నాట్యమండలి మండల ద్వితీయ మహా సభలో నాగభూషణం పాల్గొని ప్రసంగించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా నాట్యమండలి దళాలను నిర్మించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కళాకారులకు అందచేయాలని పెన్షన్లు మంజూరు చేయాలని, బస్సు పాస్ సౌకర్యం కల్పించాలన్నారు.

**మండల కమిటీ నియామకం...**

ప్రజా నాట్యమండలి మండల కమిటీని నియమించారు. నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా సిహెచ్ మహిపాల్, ఉపాధ్యక్షులుగా బీరప్ప, ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా ప్రేమ్‌సాగర్, ఎం.రమేష్, సభ్యులుగా శ్రీనివాస్, మల్లేశం, బుజంగం, ఎ.నవీన్, సిహెచ్ పాండు, గంగారాజ్, డి.కృష్ణ, రవీందర్ ఎన్నికయ్యారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్


మాజీసర్పంచ్‌కు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

సిర్గాపూర్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: మండలంలోకి కడపల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్, నాయకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రిటైర్డ్ ఆర్ఐ నారాయణ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రావుపాటిల్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు బషీర్, మాజీ సర్పంచ్‌లు సాయగౌడ్, భూమ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రమేష్, నాయకకులు హనుమంత్‌రెడ్డి, సంగమేశ్వర్, అమన్ సాబ్, రాజా మల్లు, మోహన్‌రెడ్డి, నాగభూషణం, నాగరాజు, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి ర్యాలీ


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: ముస్లిం ఆరాధ్యదైవమైన మహమ్మద్ ప్రవక్త జన్మదినం అయిన మిలాద్ ఉన్ నబీ పండగను ముస్లింలు ఆదివారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. మిలాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో పట్టణంలోని ఈద్గా మైదానం నుంచి జాతీయ రహదారి మీదుగా బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈదుగా మైదానంలో ముస్లిం పేద జంటలకు ముస్లిం వెల్ఫేర్ కమిటి, మిలాద్ ఉన్ నబి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో పెళ్లిలు చేసి కానుకలు అందచేశారు. కార్యక్రమంలో ముస్లిం మత ఎద్దలు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డిఎస్‌పి సైదా నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలో బందోబస్తును నిర్వహించారు.

**కాశీపూర్‌లో...**


కాశీపూర్‌లో మిలాద్ ఉన్ నబి ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

కంది, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: ముస్లింలు పవిత్రంగా జరుపుకునే మహమ్మద్ ప్రవక్తి జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని కాశీపూర్‌లో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముస్లిం మత పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో...**

సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) పుట్టిన రోజును పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ ర్యాలీని సంగారెడ్డిలో ఆదివారం ఉత్సాహంగా, ఆనందం దోత్సహాల మధ్య ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో సంగారెడ్డి పట్టణానికి చెందిన ముస్లింలతో పాటు, చుట్టుపక్కల మండలాలు, జిల్లాలోని వివిధ గ్రామాల నుండి ముస్లింలు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగారెడ్డి లోని మదీనా చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని వివిధ వార్డుల గుండా పట్టణ ప్రధాన వీధులలో నుండి ర్యాలీ కొనసాగింది. నారే తక్బీర్ అల్లాహ్ అక్బర్ అంటూ నినాదాలు ఇచ్చారు. సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ, రూరల్ సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.


సంగారెడ్డిలో నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

# నానో యూరియా వాడదాం-ప్రయోజనాలు అందుకుందాం

### జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్


చౌటకూరులో నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

చౌటకూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: బస్తాల్లోని యూరియాకు బదులుగా సీసాల్లోని నానో యూరియాను వినియోగిస్తే రైతులు ఆర్థికంగా లబ్ది పొందడంతో పాటు వ్యయప్రయాసాలకు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయని సంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ రైతులకు సూచించారు. ఆదివారం చౌటకూరులో ఓ రైతు వ్యవసాయ క్షేత్రం నానో యూరియా వినియోగంతో కలిగే ప్రయోజనాలతోపాటు నానో యూరియాను వినియోగించే తీరు తెన్నులపై రైతులకు ఇఫ్కో ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ నానోయూరియాను వినియోగిస్తే కూలీల కొరతనుంచి బయటపడవచ్చని, డ్రోన్స్ ద్వార పంటలపై నానో యూరియాను స్ప్రే చేసుకోవచ్చన్నారు. ప్రతీసారి ఎరువుల వినియోగంతో అనర్థాలు పెరుగుతున్నందున నానో యూరియాను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. బస్తాలో మోసుకుపోయే యూరియాకు బదులుగా సీసాలో నానో యూరియాను సునాయాసంగా వ్యవసాయ క్షేత్రానికి తీసుకుపోయి డ్రోన్లసహాయంతో సునాయాసంగా పంటలపై స్ప్రే చేసుకోవచ్చన్నారు. నానో యూరియా స్ప్రేతో పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. బస్తా యూరియా కోసం కార్యాలయాల వద్ద చెప్పులు, పాసుపుస్తకాలు లైన్‌లో పెట్టి గంటల తరబడి వేచిచూడాల్సిన దుస్థితి ఉండదన్నారు. 45 కిలోల యూరియాలలో ఉండే పోషకాలు అరలీటరు నానో యూరియాలో ఉంటాయన్నారు. బస్తా యూరియాలో కణ పరిమాణం 2 నుంచి 4 మిల్లీ మైక్రాన్లు ఉంటుందని, 30 శాతానికి మించి మొక్కకు చేరదని, మిగతాదంతా నీటిలో, భూమిలో కలిసి పోవడంతో కాలుష్యానికి కారణమవుతోందన్నారు. వానాకాలం, యాసంగి సీజన్లలో వరి, పత్తి, కంది, మొక్కజొన్న, వేరు శనగ ఇతర కూరగాయాల పంటలకు మిగతా రసాయనాల కంటే యూరియానే అధికంగా రైతులు వాడుతుండటంతో (ఎకరానికి 2 నుంచి రెండున్న బస్తాలకు బదులుగా 3 నుంచి 4 బస్తాల యూరియా) పంటలకు తెగుళ్ల బెడద అధికమైందని, తెగులు నివారణకు అధనంగా మరింత కొంద ఖర్చు చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఇఫ్కో కంపెనీ ప్రతి నానో యూరియా, నానో డిఎపి బాటిల్‌లపై 10వేల భీమా (సంకట హరణ భీమా) సౌకర్యం కల్పిస్తోందన్నారు. రైతులు నానో యూరియాను వినియోగించి ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న విశ్రాంతి ఉద్యోగుల నూతన కమిటి దృశ్యం

## విశ్రాంత ఉద్యోగుల నూతన కమిటీ

జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఆదివారం తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా గడ్డం జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా పటేల్ రాజేందర్‌రావు, కోశాధికారిగా బెండి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా కౌలాస్ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా ఎండి అజీం, విజయలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా నర్సిములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కౌలాస్ రాజశేఖర్, పబ్లిసిటి సెక్రటరీగా మహబూబ్ గౌరి, కార్యవర్గసభ్యులుగా జి చంద్ర శేఖర్, యాకూబ్ అలి, సైఫోద్దిన్ గౌరీ, ఎ బాగారెడ్డి, జి రాందాస్, వి నర్సిములు, జిల్లా కౌన్సిలర్‌గా రమేష్‌బాబు, పి దుర్గయ్య, మల్లేషంలు ఎన్నికయ్యారు. త్వరలో తమకు రావాల్సిన డిఎ, పిఆర్‌సి, హెల్త్ కార్డుల ఇప్పించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేస్తామని రాష్ట్ర సెక్రటరీ జనరల్ సి చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## ముదిరాజ్ (కోలీ) రాష్ట్ర కమిటీ నాయకులకు సన్మానం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

అఖిలభారత కోలీ సమాజ్ '(ముది రాజ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలో నియమితులైన నాయకులను ఆదివారం సన్మానించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ముదిరాజ్ సంఘంలో అధ్యక్షులు బర్ల కిష్టయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నలుగురు నాయకులను శాలువా, పూలదండలతో సన్మానించారు. అఖిల భారత కోలీ సమాజ్ (ముదిరాజ్) తెలం గాణ రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షులుగా నియమితులైన బర్ల దేవేందర్, కార్య దర్శి వి.బి. వెంకట నారాయణ, కార్యవర్గసభ్యులు ఉదారి దర్శన్, కురుపాల విజయ్ కుమార్‌లను సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బర్ల రాధాకృష్ణ, బర్ల లక్ష్మయ్య, బర్ల ఆంజ నేయులు, సంఘం ఉపాధ్యక్షులు మెడబోయిన శంకర్, కోట్మాల్ రవి, కోశాధికారి బర్ల అంజనేయులు, సంయుక్త కార్యదర్శి కోట్ల రాజు, అక్కి వెంకటేశ్, కౌకూరి రవి, పిల్లి అశోక్, రమేశ్, నవీన్, అరుణ్, శ్రీకాంత్, యాదగిరి, అజయ్, నాని, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


అక్బర్జాపేట గ్రామంలోని పొలంలో పని చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

## రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

మేడ్చల్, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో డీఐఎఫ్ఐ మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రైతు సమస్యలను తెలుసుకునేందుకుగాను మేడ్చల్ మండలం ఎల్లంపేట మున్సిపాలిటీలోని అక్బర్జాపేట్ గ్రామంలో రైతు వీరేష్ పొలంలో నాయకులు సందర్శించి పని చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మన్నె ప్రశాంత్ గారు మాట్లాడుతూ తెలంగాణలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో తెలంగాణ విముక్తి జరిగిందని ఆ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకురావడంలో యావత్ తెలంగాణ యువత ముందు నడవాలని కోరారు. తెలంగాణ విముక్తి కోసం సాయుద పోరాటంలో వీర మరణం పొందిన రైతులను స్మరిస్తూ డివైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ రైతుల సమస్యల కోసం కృషి చేస్తామని తెలిపాడు. గ్రామంలోని పొలాల్లోకి సరైన రహదారి సౌకర్యం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి సాధించాలని కోరాడు. ముఖ్యంగా వ్యవసాయ అధికారులు రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, సాయిల్ టెస్ట్ లాంటి కార్యక్రమాలని నిరంతరం చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాల కిరణ్, నాయకులు పూజ, లోకేష్ , వైష్ణవి, నర్సింగరావు, నాగార్జున, రంజిత్ రెడ్డి, అఖిల్ , గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

మేడ్చల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని గౌడవెల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 20 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునూరు కాపు మండల అధ్యక్షులు సురేష్‌పటేల్, గౌడవెల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనివాసరాజుపటేల్, వీరేష్‌పటేల్, విష్ణుపటేల్, వేణుగోపాల్ పటేల్, సాయిబాబుపటేల్, లక్ష్మణ్‌పటేల్, సుధీర్‌పటేల్, పురుషోత్తంపటేల్, లక్ష్మీనారాయణపటేల్, వినోద్‌పటేల్, శైలేందర్‌పటేల్, శివకుమార్, నవీన్ పాల్గొన్నారు.

# బరితెగింపు

- రంగనాథస్వామి దేవాలయ భూములపై అక్రమార్కుల కన్ను
- రాత్రికి రాత్రే రహదారి నిర్మాణం
- స్థానికుల ఫిర్యాదుతో పోలీసుల జోక్యం జెసిబితో రోడ్డు తొలగింపు
- చట్ట ప్రకారం చర్యలకు దేవాదాయశాఖ సమాయత్తం


రంగనాథస్వామి మాన్యం భూముల్లో నిర్మించి రహదారి

గచ్చిబౌలి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : హైటెక్ మండలం శేరిలింగంపల్లిలో బహుళ అంతస్థుల నిర్మాణ సంస్థల యజమానులు బరితెగించారు. రంగనాథస్వామి దేవాలయం మాన్యం భూము లను ఆక్రమించి రాత్రికి రాత్రే భారీ రహదారి నిర్మించారు. తెల్లవారే సరికి సిసి రోడ్డు దర్శనం ఇవ్వడంతో విస్తుపోయిన స్థానికులు దేవాదాయ శాఖ అధికారులకు పిర్యాదు చేయగా, స్పందిం చిన అధికారులు వేసిన రోడ్డును తొలగించడంతో పాటు నిర్మాణ సంస్థల మీద పోలీసులకు పిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో పురాతన రంగనాథ స్వామి దేవాలయం ఉంది. ఈ దేవాల యం మాన్యం కింద గోపన్‌పల్లి వ్యాప్తంగా భూములు ఉన్నాయి. గోపన్‌పల్లి గ్రామ సర్వే నెం బరు 268లో సైతం 13 ఎకరాల దేవుని మా న్యం భూమి ఉంది. కాగా ఈ భూమికి ఆనుకొని తెల్లాపూర్ గ్రామంలో వెలిసిన పలు బహుళ అంతస్థుల నిర్మాణాలు రహదారి కోసం రంగనాథ స్వామి దేవుని మాన్యం భూముల మీద కన్నేశాయి. ఇందులో భాగంగా శనివారం అర్ధ రాత్రి దేవుని మాన్యం భూమిని చదును చేసి రాత్రికి రాత్రే సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఉదయం విషయం గమనించిన స్థానికులు దేవాదాయ శాఖ అధికారులకు పిర్యాదు చేశారు. దీంతో సంఘటనా స్థలికి చేరుకున్న ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ మోహన్‌రెడ్డి, ఈఓ సత్యచంద్రారెడ్డిలు రహదారి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. దీంతో పాటు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు.

వేసిన సిసి రోడ్డును జెసిబితో పెకిలించి తొలగించడంతో పాటు ఈ దారిలో రాకపోకలు సాగకుండా కందకం ఏర్పాటు చేశారు. దేవుని మాన్యం భూములను ఆక్రమించి రహదారి నిర్మాణానికి ప్రయత్నించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ అధికా రులు తెలిపారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


పెన్షనర్ల సంక్షేమ సంఘం సభ్యులకు బరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

రామచంద్రాపురం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం రామచంద్రాపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం సరిపోవడం లేదని పెన్షనర్లు ఎమ్మెల్యే దృష్టికి తేగా భవనంలోగల రామచంద్రాపురం ప్రెస్‌క్లబ్ సభ్యులతో చర్చించి మరో అంతస్తు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు నూతనంగా 30లక్షల రూపాయలతో నిర్మించే భవనం పెన్షనర్లు వాడుకోవచ్చన్నారు. త్వరలో నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అనుభవం కలిగిన ప్రభుత్వ పెన్షనర్లు భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్‌ను పెన్షనర్ల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో కార్పోరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్ప నగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్

## లింగంపల్లి హాస్టల్ పనులను వేగవంతం చేయండి

మునిపల్లి, సెప్టెంబరు 14(ప్రభాతవార్త): మండలంలోని లింగంపల్లిలో కూలిపోయిన హాస్టల్ భవనంను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కూలిన భవనాన్ని తొలగించడానికి నత్త నడకన పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులను వేగవంతం చేసి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని డిమాండ్‌చేశారు. విద్యార్థులలో ఉన్న భయాందోళన తొలగించి చదువుకునే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈనెల 17న సంగారెడ్డి లోని పీఎస్‌ఆర్ గార్డెన్ లో ఉదయం 10 గంటలకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందని. ఈ సభకు సిపిఎం పార్టీ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరవుతున్నారని ఈ సభకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయురాలు మధుర చౌహాన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సిర్గాపూర్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: సిర్గాపూర్ ఎస్టీ బాలికల గురుకులంలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న మదుర చౌహాన్‌ను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఘనంగా సన్మానించారు. సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయులు మర్గదర్శకాలే పునాదులుగా ఉంటాయని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ టీంసభ్యురాలు, రీజియన్ 17 ప్రెసిడెంట్ మధుర చౌహాన్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. సమాజానికి ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని సూచించారు.

## అల్గోల్‌లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం


ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని నిర్వహిస్తున్న ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: ఆచార్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం మండలంలోని అల్గోల్‌గ్రామంలో ప్రత్యేక శీతకాల శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ చింతల హరికుమార్ ప్రారంభించారు. గ్రామంలో ప్రత్యేక శిబిరాలు కొనసాగుతున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాఉతూ గత 5 సంవత్సరాలుగా అల్గోల్, పోట్‌పల్లి గ్రామాలను ఆచార్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు దత్తత తసుకున్నట్లు గుర్తు చేశారు. గ్రామీణ ప్రజలను చైతన్య పరుస్తూ మొదటి రోజు క్యాంపస్ క్లీనింగ్ చేసుకుని గ్రూపుల వారిగా వర్గీకరణ జరిగి ప్రధాన అంశాలను గుర్తించి వాటి పరిష్కారం చేయాలని అది మన వంతు బాధ్యత అని ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రాం అధికారి నందుగౌడ్ పేర్కొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు చైతన్య వంతులను చేస్తూ అవగాహన కల్పించామన్నారు. అక్షరాస్యత పెంపుదల, బడి మానేసిన విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడం, మూడనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ చదువే తలరాత మార్చే ఆయుధమని పేర్కొన్నారు.

## దివ్యాంగుల మండల అధ్యక్షుడిగా గోపాల్


దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 14,ప్రభాతవార్త: దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడిగా రెడ్డి గోపాల్ ఎన్నికైనట్లు దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి పాండు ఆదివారం తెలిపారు. గోపాల్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల సాధనకై కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి, సత్యనారాయణగౌడ్, రమేష్, దత్తు, శంకర్, స్వరూప, విఠల్,కృష్ణ, నర్సింలు, గోపిక, యాదవరెడ్డి పాల్గొన్నారు.

## ప్రపంచ వెదురు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 14, ప్రభాత వార్త : 18న జరిగే ప్రపంచ వెదురు దినోత్సవం విజయవంతం చేయాలి మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు. ఏ. అంబాదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్రాలు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా లోని మేదరి మహేంద్ర సంఘం సభ్యులు, వెదురు కుల వృత్తి దారులు విజయ వంతం చెయాలనీ జిల్లా నాయకులు ఆంజనేయులు, స్వామి యాదయ్య, మహేష్ సాయి కృష్ణ పాండు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంఘం నాయకులు